క్లుప్తంగా

అగ్ని ప్రమాద బాధితులకు వంట పాత్రల పంపిణీ



బాధితులకు వంట పాత్రలు అందిస్తున్న ముస్లింలు

నల్లజర్ల: స్థానికంగా ఈ నెల 21న సంభవించిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన ఆరు కుటుంబాల వారికి మంగళవారం నల్లజర్ల మీనార్ మసీదు సభ్యులు, పార్ద్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా రూ.15 వేల విలువైన వంట పాత్రలను అందజేశారు. కార్యక్రమంలో నల్లజర్ల సర్పంచ్ పల్లి జ్యోతి, అంబటి శ్రీనివాసరావు, షేక్ ఇలియాస్ షరీఫ్, బొండల శ్రీనివాసరావు, పచ్చిగోళ్ల శ్రీనివాసరావు, షేక్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

బల్లిపాడుకు మండలి చైర్మన్



అగ్గిరాముడి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజ్

తాళ్లపూడి: మండలంలోని బల్లిపాడులో వైఎస్సార్ సీపీ అభిమాని కొయ్య దుర్గారావు కుటుంబం మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు హాజరయ్యారు. మంగళవారం స్థానిక భూస్వామి కొయ్యే అగ్గి రాముడి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మోషేన్‌రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొయ్యే దుర్గారావు, కొవ్వూరు నాయకులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' విధుల్లో పాల్గొంటున్నాం

కొవ్వూరు: తామంతా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల్లో విధులు నిర్వహిస్తున్నామని మండలంలోని వలంటీర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం వారు కొవ్వూరు ఎంపీడీవో కె.సుశీలకు రాతపూర్వకంగా తెలియజేశారు. ప్రభుత్వం తమకు అప్పగించిన విధులకు సక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. తామెలాంటి ధర్నాలు, నిరసనలు చేపట్టడం లేదన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలను వలంటీర్లు ఖండించారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మంది నిరుద్యోగ యువతకు తాము నివసించే ప్రాంతంలోనే ఉపాధి కల్పించారన్నారు. సేవా భావంతో విధులు నిర్వర్తిస్తున్న తమకు సమాజంలో సముచిత గౌరవంగా దక్కుతోందని చెప్పారు. ఎస్కే ఉస్మాన్ ఆరిఫ్, ఎం.తులసీమాధవి, ఎం.లక్ష్మి, సీహెచ్ సురేష్‌కుమార్, ఎ.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

తాళ్లపూడి: విద్యుదాఘాతానికి గురై మండలంలోని పోచవరం గ్రామంలో గుళ్లపూడి వీర వెంకట సత్యనారాయణ (44) అనే రైతు మృతి చెందాడు. వరికోత మెషీన్‌తో మంగళవారం తన పొలంలో ఆయన పంట కోస్తున్నారు. వరికోత మెషీన్‌పైన గల ట్రక్కులోని ధాన్యం సర్దుతుండగా అక్కడున్న 11 కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు తాళ్లపూడి ఎస్సై కేవీ రమణ తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



దేవరపల్లి ఏఎస్ఎన్ జెడ్పీ హైస్కూల్లో సరదాగా క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో క్రికెట్ బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు



చాగల్లులో పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



నల్లజర్ల మండలం దూబచర్లలో ఉత్సాహంగా కబడ్డీ ఆడుతున్న పురుషుల జట్టు



ఖండవల్లిలో సరదాగా కబడ్డీ ఆడుతున్న పెరవలి ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకే..

- ఆడుదాం ఆంధ్ర పోటీలు
- పెద్దేవంలో ప్రారంభించిన హోం మంత్రి తానేటి వనిత
- కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా క్రీడా సంబరం ప్రారంభం



తాళ్లపూడి మండలం పెద్దేవంలో పోటీలను ప్రారంభిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

తాళ్లపూడి: యువతలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. కొవ్వూరు డివిజన్ వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అలాగే తాళ్లపూడి మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో పోటీలను ప్రారంభించారు. పెద్దేవంలో ఈ పోటీలను మంత్రి వనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ముందుండాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీ లేఖ, వైఎస్సార్ సీపీ నాయకుడు తోట రామకృష్ణ, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కోలిశెట్టి నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతా వెంకటస్వామి, నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని 15 సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు వ్యాయామోపాధ్యాయుల పర్యవేక్షణలో మొదలయ్యాయి. ఆయా సర్పంచులు పాల్గొన్నారు.

చాగల్లు: మండలంలో మార్కొండపాడులో ఎంపీపీ మట్టా వీరాస్వామి, సొసైటీ అధ్యక్షుడు గంగిశెట్టి వాసు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రారంభించారు. చాగల్లులో నిర్వహించిన క్రీడా సంబరంలో వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్ష ,అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, బ్రాహ్మణగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయ దుర్గ, కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నాడ సింహాద్రి పాల్గొన్నారు. కలవలపల్లి, చిక్కాలలో నిర్వహించిన పోటీల్లో సొసైటీ అధ్యక్షులు గూడపాటి శివ, సుంకర రాయుడు, ప్రత్తిపాటి రామచంద్రరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



నిడదవోలులో బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



ఉండ్రాజవరంలో పోటీలను ప్రారంభించాక క్రీడాకారులతో ఎంపీపీ యల్లారేశ్వరి తదితరులు

పల్లెపల్లెనా క్రీడా సంబరం

దేవరపల్లి: పల్లె పల్లెనా క్రీడా సంబరాలు మొదలయ్యాయి. ఖాళీ స్థలాలన్నీ ఆట మైదానాలుగా మారిపోయాయి. గోపాలపురం నియోజకవర్గంలోని 81 గ్రామ సచివాలయాల్లో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు దేవరపల్లిలోని ఏఎస్ఎన్ జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో పోటీలను ప్రారంభించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కొద్దిసేపు క్రికెట్, వాలీబాల్ ఆడారు. వ్యాయామోపాధ్యాయుడు ఓరుగంటి నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి ఆరోగ్యం కావాలంటే వ్యాయామం అవసరమన్నారు. వాలీబాల్ కోర్టును ఎమ్మెల్యే వెంకట్రావు, కబడ్డీ కోర్టును ఎంపీపీ కేవీకే దుర్గారావు, క్రికెట్ కోర్టును జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఖోఖో కోర్టును సర్పంచ్ కడిమి వీరకుమారి ప్రారంభించారు. క్రీడాకారులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు స్పోర్ట్స్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.రాధాకృష్ణ, ఎంపీడీఓ డీబీఆర్ అంబేద్కర్, తహసీల్దార్ ఎం.రామకృష్ణ, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు కామిశెట్టి శిరోమణి, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా మండలంలోని దూబచర్ల గ్రామంలో బ్యాడ్మింటన్, ఘంటావారిగూడెంలో క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఐదు క్రీడా విభాగాల్లో పోటీ పడేందుకు నల్లజర్ల మండలం నుంచి 680 టీమ్‌లు పేర్లు నమోదు చేసుకున్నట్టు పోటీల నిర్వాహకుల చెప్పారు. వారిలో 4,689 మంది బాలురు, 3,159 మంది బాలికలు ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓ వై.సత్యనారాయణ, నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, తొమ్మండ్రు రమేష్, సయ్యద్ మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: స్థానిక దేవస్థానం హైస్కూల్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులతో కలసి ఆయన కాసేపు వాలీబాల్ ఆడారు. అంతక ముందు ఆయన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ కుంటం స్వర్ణలత తదితరులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారిగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, తహసీల్దార్ పి.సతీష్, ఎంపీడీవో తిరుమలరావు, ఎంఈఓ పరసా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: క్రీడా రంగంలో యువతను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర పోటీలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన స్పోర్ట్స్ కిట్స్‌ను పరిశీలించి, వాటిని క్రీడాకారులకు అందజేశారు. తర్వాత ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ వెలగన పోలయ్య, ఎంపీడీఓ పి.శామ్యూల్, ఎంఈఓలు గణేష్, గురుమూర్తి, హెచ్ఎం కె.జిలానీ పాల్గొన్నారు.

నిడదవోలు: మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి అధ్యక్షతన స్థానిక ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్, జెడ్పీ బాలికల హైస్కూల్, మున్సిపల్ హైస్కూల్-03 క్రీడా మైదానాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్లో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఈ పోటీలను ప్రారంభించారు. ఆయన షటిల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, గోపిరెడ్డి శ్రీనివాస్, ఎండీ షకీరాబేగం, అహ్మదున్నీసా బేగం, ఉసురుమర్తి జాన్‌బాబు, మానుపాటి లక్ష్మీ, మేడపాటి సరిత పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: స్థానిక జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల నంబర్-1లో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి షటిల్, ఖోఖో పోటీలను, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు క్రికెట్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెండే వెంకట్రావు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, ఎంపీడీవో జి.ఆర్‌కేరాజు, ఎంఈవో సక్సేనా రాజు, పాఠశాల హెచ్ఎం వి.విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని ఖండవల్లి ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి ఎస్‌వీఎస్ మూర్తి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాల్గొనేందుకు ఆన్‌లైన్‌లో క్రీడాకారుల రిజిస్ట్రేషన్‌లో జిల్లాలోనే పెరవలి మండలం రెండో స్థానంలో ఉందన్నారు. ఎంపీడీఓ రమేష్ మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనేందుకు మండలం నుండి పురుషులు 4056 మంది, స్త్రీలు 2209 మంది మొత్తం 6,265 మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు మానవాళికి అందించండి

- పాస్టర్లకు హోం మంత్రి తానేటి వనిత సూచన
- పశివేదలలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో సామూహిక ప్రార్థన చేస్తున్న పాస్టర్లు, హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: లోక రక్షకుడైన ఏసుక్రీస్తు బోధనలను దైవ సేవకులు తమ వాక్యోపదేశాల ద్వారా మానవాళిని అందించి, వారిని సన్మార్గం వైపు నడిపించాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం పసివేదల గ్రామంలోని యూసీఎం చర్చిలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30న నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లు అందరూ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు. తమ దీవెనలు,ఆశీస్సులు అందించాలన్నారు. కొవ్వూరు రీజినల్ చైర్మన్ బిషప్ డాక్టర్ కె.జోసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశాబత్తుల సంతోష్‌కుమార్ వాక్య సందేశం అందించారు. పాస్టర్లు సామూహికంగా మంత్రిని ఆశీర్వదించారు. సంతోష్‌బాబు ఆర్థిక సహకారంతో నియోజకవర్గంలోని వంద మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఎం.శామ్యూల్, ఫిలిప్‌కుమార్, ఇజ్‌గియారాజు, వైఎస్సార్ సీపీ నాయకులు పరిమి సోమరాజు, వేములపల్లి రామారావు, వేములపల్లి బూరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చాగల్లు మండలం చిక్కాల సొసైటీ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత ఆవిష్కరించారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిక్కాల సర్పంచ్ కొయ్య మణి, వైఎస్సార్ సీపీ చాగల్లు మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సొసైటీ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

తొళక్క వాహనంపై ఊరేగిన శ్రీవారు



తొళక్క వాహనంపై ఉభయ దేవేరులు, గోదాదేవితో ఊరేగుతున్న శ్రీవారు

ద్వారకాతిరుమల: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు మంగళవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి అర్చకులు విశేష పుష్పాలంకారాలు చేశారు. అనంతరం హారతులిచ్చారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, గజ సేవల నడుమ శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధులకు పయనమైంది. గ్రామోత్సవం అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి, అమ్మవార్లు, గోదాదేవికి అర్చకులు విశేష పూజలు జరిపి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ శాంతిశ్రీ , ఆరోగ్య సిబ్బంది

నిడదవోలు: ప్రజలందరకీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసా కల్పించేందుకు సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచారని కౌన్సిలర్ గుర్రం శాంతిశ్రీ అన్నారు. పట్టణంలోని చర్చిపేటలో మంగళవారం నెహ్రూ నగర్ అర్బన్ సెంటర్‌లో వైద్యాధికారి ఈ. తేజశ్రీ ఆధ్వర్యంలో అర్హులకు డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ నియోజకవర్గంగా నిడదవోలు

- రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి చేశా
- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- పెరవలిలో గడప గడపకూ..



పెరవలిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: నిడదవోలును జిల్లాలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని, తన హయాంలో దాదాపు రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన పెరవలిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి టీడీపీ, జనసేన పార్టీల నాయకుల తీరును తప్పుబట్టారు. తాను అభివృద్ధి చేస్తున్నా రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వలన అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ గ్రామంలో ఇప్పటి వరకూ రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఇంతటి అభివృద్ధి గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిందా? అంటూ ప్రశ్నించారు. గత పాలకులు ఇసుకు, మట్టి దోచుకుతిన్నారని, పేదల ఇళ్ల స్థలాలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో అవినీతి పరులను తరిమి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొట్టి రాంబాబు, దొడ్డిగర్ల స్వాతి, పంచాయతీ సర్పంచ్ గంగోలు సీతమ్మ పాల్గొన్నారు.

కాలువ గట్టును కొల్లగొట్టేశారు

- ఆయకట్టు రైతుల ఫిర్యాదు
- చర్యలు తీసుకుంటామన్న ఇరిగేషన్ అధికారి



గుడ్డిగూడెం వద్ద తవ్వేసిన కొవ్వాడ రిజర్వాయర్ కాలువ గట్టు

గోపాలపురం: మండలంలోని గుడ్డిగూడెం శివార్లలో ఉన్న కొవ్వాడ రిజర్వాయర్ కాలువ గట్టును ఓ వ్యక్తి తవ్వి మట్టిని తరలించుపోయాడు. రాత్రి పూట దాదాపు 20 అడుగుల మేర యంత్రాల సాయంతో మట్టిని తవ్వేశాడు. దాంతో గట్టు బలహీన పడిందని, సుమారు 300 ఎకరాల ఆయకట్టుకు నీటికి ఇబ్బందులు వచ్చే ముప్పు ఉందని రైతులు వాపోయారు. దీనిపై ఆయకట్టు రైతులు మంగళవారం ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలువ గట్టు బలహీన పడడం వల్ల ఎక్కడికక్కడ గండ్లు పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మట్టిని తరలించిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు కోవాలని కోరారు. దీనిపై కొవ్వాడ రిజర్వాయర్ ఏఈ కె.రాహుల్ భాస్కర్‌ను 'సాక్షి' వివరణ కోరగా అనుమతి లేకుండా కాలువ గట్టు మట్టిని తరలించిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గట్టును పటిష్ఠ పరిచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

అట్టడుగు వర్గాల ఆరాధ్యుడు వంగవీటి



కొవ్వూరులో వంగవీటి రంగా విగ్రహానికి నివాళి అర్పిస్తున్న హోం మంత్రి తానేటి వనిత



ఖండవల్లిలో రంగా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



దొమ్మేరులో దివ్యాంగులకు పండ్లు పంచుతున్న రంగా అభిమానులు

కొవ్వూరు: బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన వారి పాలిట ఆరాధ్య దైవంగా వంగవీటి మోహన్ రంగా నిలిచిరాని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. కాపునాడు ఉద్యమ నేత రంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని మెరక వీధి జంక్షన్ వద్ద గల రంగా విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళి అర్పించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, వరిగేటి సుధాకర్, గంధ్రోతు శివరామకృష్ణ, పతివాడ రామారావు, కవల నాగేశ్వరరావు, గుర్రే శరత్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా మంగళవారం దొమ్మేరులోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కొమ్మన మణిబాబు ఆర్థిక సాయంతో గ్రామంలోని దివ్యాంగుల ఆశ్రమంలోని దివ్యాంగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ గ్రామంలోని రంగా విగ్రహ దాత, తెలంగాణ, ఆంధ్ర రంగా, రాధామిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్లపాలెం బుజ్జి (పన్నస పూర్ణచంద్రరావు), ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, బండ్రెడ్డి నరేంద్రకుమార్, సీతా నవీన్, ఆలపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: కాపు నాయకుడు వంగవీటి మోహన రంగా నేడు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా మండలంలోని ఖండవల్లి, కానూరు గ్రామాల్లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగా కాపుల రిజర్వేషన్ కోసం పోరాడిన మహానీయుడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, కందా వెంకన్న, నాగు, చిన్నబాబు, కొమ్మిశెట్టి రాము, తోట సురేష్, అంబటి బ్రహ్మయ్య, ఆలం సుబ్బారావు, కొమ్మిశెట్టి చిన్ని పాల్గొన్నారు.

దేవరపల్లి: వంగవీటి మోహన్ రంగా వర్ధంతిని మండలంలో పలు గ్రామాల్లో కాపు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ, జనసేన పార్టీల నాయకులు స్థానిక మూడు బొమ్మల సెంటర్లో రంగా వర్ధంతిని వేర్వేరుగా నిర్వహించారు. ఇక్కడి రంగా విగ్రహానికి ఎంపీపీ కేవీకే దుర్గారావు, మండల కాపు సంఘం అధ్యక్షుడు సుంకర రాంబాబు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, కాపు సంఘం నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు, పచ్చా రాంగోపాల్, కామిశెట్టి దుర్గారావు, సిద్దా సూర్యారావు పాల్గొన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కాట్నం గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు కూడా పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

తాళ్లపూడి: పెద్దేవం గ్రామంలో ఆ గ్రామ కాపు సంఘ నాయకుల ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా కాపు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాపు జేఏసీ రాష్ట్ర నాయకుడు తోట రామకృష్ణ, మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, నామన చిన్న బురయ్య, నరాలశెట్టి వీర వెంకట్రావు, మైలవరపు రాధాకృష్ణ, యండపల్లి పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: మండలంలోని తాడిమళ్ల, విజ్జేశ్వరం, డి.ముప్పవరం గ్రామాల్లో వంగవీటి మోహనరంగా వర్ధంతి నిర్వహించారు. తాడిమళ్లలో వంగవీటి రంగా విగ్రహానికి వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు కటికిరెడ్డి నారాయణరావు, నాయకులు తిరుమళ్ల దుర్గారావు, కాపకాయల సూర్యనారాయణ, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైభవంగా భవానీల ఊరేగింపు



నవదుర్గ వేషధారణలో భవానీలు

నిడదవోలు: పట్టణంలో మంగళవారం వైభవంగా దుర్గాకలశ జ్యోతి ఊరేగింపు నిర్వహించారు. స్థానిక చిన కాశిరేవు వద్ద నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి నంగాలమ్మ వారి పూరి గుడికి చేరుకుంది. ఊరేగింపులో భక్తులకు అమ్మవారి కుంకుమ, గాజులు, తీర్థ ప్రసాదాలుగా అందజేశారు. డప్పు వాయిద్యాల మధ్య నవదుర్గల వేషధారణలతో సాగిన ఊరేగింపు ఆకట్టుకుంది. చినకాశిరేవులోని కల్యాణ వేంకటేశ్వర ఆలయంలోని దుర్గాశక్తి భవానీ పెదపీఠం వద్ద నిర్వహించిన చండీహోమం, మాలధారణ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐదోవార్డు కౌన్సిలర్ కొత్తపల్లి సుప్రియ, గురు భవానీలు చామర్తి వెంకటరమణ, ఖండవల్లి సురేష్, అర్చకులు శ్రీనివాస్‌శర్మ, ప్రవీణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.